ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 08.04.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. సరైన అవకాశాలు అందిస్తే వ్యక్తులు స్వావలంబన సాధించడమే కాక దేశ ప్రగతికి తోడ్పడగలరని ముద్రా యోజన రుజువు చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. రేపో రేటును మార్పు లేకుండా యథాతథంగా కొనసాగిస్తున్నట్లు భారత రిజర్వ్ బ్యాంక్ ఈరోజు ప్రకటించింది.
3. పోషణ పక్షోత్సవాల ఎనిమిదవ సంచిక రేపు దేశవ్యాప్తంగా ప్రారంభమవుతుంది.
4. ఐపీఎల్ క్రికెట్‌లో గువాహటిలో రాజస్థాన్ రాయల్స్ జట్టు, ముంబై ఇండియన్స్‌ను 27 పరుగుల తేడాతో ఓడించింది. ఈరోజు ఢిల్లీ కాపిటల్స్ గుజరాత్ టైటాన్స్ తో తలపడుతుంది.

**PM FM - MUDRA YOJANA:**

ప్రధానమంత్రి ముద్రా యోజన యువతలో స్వయం ఉపాధికి దోహదం చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 2015లో ప్రారంభమైన ఈ పథకం నేటితో 11 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన మోదీ, వ్యక్తులకు సరైన అవకాశాలు కల్పించినప్పుడు వారు స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా దేశ పురోగతికి కూడా గణనీయంగా దోహదపడగలరని ఈ పథకం నిరూపించిందని తెలిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, దేశంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు అసంఖ్యాక వ్యక్తిగత పారిశ్రామికవేత్తల రుణ ముఖచిత్రాన్ని మార్చడంలో ఈ పథకం కీలక పాత్ర పోషించిందని చెప్పారు. గత దశాబ్ద కాలంలో కోట్లాది మంది సామాన్య పౌరులు నూతన ఆత్మవిశ్వాసంతో పారిశ్రామికవేత్తలుగా ఎదిగిన నిశ్శబ్ద విప్లవానికి భారతదేశం సాక్ష్యంగా

నిలిచిందని ఆమె నొక్కి చెప్పారు. క్రెడిట్ సదుపాయంలో ఉన్న అడ్డంకులను తొలగించడం ద్వారా ఈ చొరవ పారిశ్రామికవేత్తల రంగంలో ప్రజాస్వామ్యీకరణను తీసుకువచ్చిందని ఆమె వెల్లడించారు. 2047 నాటికి 'వికసిత్ భారత్'గా అవతరించే లక్ష్యంతో సాగుతున్న దేశ ప్రయాణంలో పారిశ్రామికవేత్తలను క్రియాశీల భాగస్వాములుగా మార్చడానికి పీఎం ముద్రా యోజన నిరంతరం సాధికారతను కల్పిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ పథకం కింద దాదాపు 40 లక్షల కోట్ల రూపాయల విలువైన 58 కోట్ల రుణాలు మంజూరయ్యాయి. ఇందులో మూడింట రెండు వంతుల రుణాలు మహిళా పారిశ్రామికవేత్తలకే అందడం విశేషం. మొత్తం రుణాల్లో సుమారు ఐదవ వంతు తొలిసారి పారిశ్రామికవేత్తలుగా మారిన వారికే దక్కాయి. చిన్న తరహా వ్యాపారాలకు మద్దతుగా 20 లక్షల రూపాయల వరకు సులభంగా, ఎటువంటి పూచీకత్తు లేని రుణాలను అందిస్తూ ఆర్థిక లభ్యతలోని అంతరాన్ని తగ్గించేలా ఈ పథకాన్ని రూపొందించారు.

NSD

**SHAH - MUDRA YOJANA:**

చిన్న వ్యాపారులు, స్టార్టప్‌లు సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు పూచీకత్తు లేని రుణాలను అందించడం ద్వారా పీఎం ముద్రా పథకం వారిని సాధికారత వైపు నడిపించడంలో కీలక పాత్ర పోషించిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. గత పదకొండు ఏళ్లలో ఈ పథకం కింద 40 లక్షల కోట్ల రూపాయల కంటే ఎక్కువ విలువైన 58 కోట్ల కంటే అధిక రుణాలు పంపిణీ చేయబడ్డాయని అమిత్ షా సోషల్ మీడియా వేదికగా తెలిపారు. సుమారు 12 కోట్ల మంది యువత ఈ పథకం రా ప్రయోజనం పొందారని, తద్వారా ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణ దార్శనికతకు తోడ్పడ్డారని ఆయన పేర్కొన్నారు. మహిళా సాధికారత స్వయం సమృద్ధి దిశగా ఇది ఒక చారిత్రాత్మక విజయమని మంత్రి కొనియాడారు.

NSD

**RBI MONETARY POLICY:**

భారత రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లను 5.25 శాతంగా యథాతథంగా కొనసాగించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి ద్వైమాసిక ద్రవ్య విధానాన్ని ప్రకటిస్తూ, ఆర్‌బిఐ గవర్నర్

సంజయ్ మల్హోత్రా.. ద్రవ్య విధాన కమిటీ ఏకగ్రీవంగా రెపో రేటును 5.25 శాతంగా కొనసాగించాలని తటస్థ వైఖరిని అవలంబించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గవర్నర్ అధ్యక్షతన సోమవారం ప్రారంభమైన ఈ కమిటీ ద్వైమాసిక సమావేశం నేటితో ముగిసింది. ద్రవ్య విధాన కమిటీ అంచనా ప్రకారం, గత ఆర్థిక సంవత్సరంలో జీడీపీ వృద్ధి రేటు 7.6 శాతంగా ఉండగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇది 6.9 శాతంగా ఉండే అవకాశం ఉంది. ఇంధన ధరల పెరుగుదల ద్రవ్యోల్బణానికి ముప్పుగా పరిణమించిందని పేర్కొన్న మల్హోత్రా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి వినియోగదారుల ధరల సూచీ ద్రవ్యోల్బణం 4.6 శాతంగా ఉండవచ్చని అంచనా వేశారు. అంతర్జాతీయంగా పెరుగుతున్న అనిశ్చితుల దృష్ట్యా నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

NSD

**POSHAN PAKHWADA:**

కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ రేపటి నుండి దేశవ్యాప్తంగా 8వ ఎడిషన్ 'పోషణ్ పఖ్వాడా - 2026'ను నిర్వహించనుంది. పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, ఆరోగ్యవంతమైన బిడ్డ బలమైన దేశానికి పునాది అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. పోషణ్ అభియాన్ అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, ప్రతి తల్లి  బిడ్డకు సమగ్ర పోషకాహారాన్ని అందించేలా చేసే ఒక ప్రజా ఉద్యమమని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది పోషణ్ పఖ్వాడా యొక్క ఇతివృత్తం (థీమ్) - "జీవితంలో మొదటి ఆరేళ్లలో మెదడు అభివృద్ధిని పెంపొందించడం". బాల్యదశ, ముఖ్యంగా మొదటి వెయ్యి రోజులు, మెదడు అభివృద్ధికి, శారీరక ఎదుగుదలకు  మొత్తం ఆరోగ్యానికి అత్యంత కీలకమని ఈ థీమ్ గుర్తిస్తుంది. ఆరేళ్ల వయస్సు నాటికే 85 శాతానికి పైగా మెదడు అభివృద్ధి జరుగుతుందని శాస్త్రీయ ఆధారాలు చెబుతున్నాయి, ఇది సరైన పోషకాహారం, స్పందించే సంరక్షణ  ప్రారంభ అభ్యాసం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తోంది. ఈ పఖ్వాడా సందర్భంగా, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఇందులో తల్లులు, సంరక్షకులు, కుటుంబాలు, సమాజ సంస్థలు  స్థానిక సంస్థలు పాల్గొంటాయి. ఈ

కార్యక్రమాలలో పోషణ్ పంచాయతీలు, అవగాహన సదస్సులు, ప్రారంభ ప్రేరణా కార్యకలాపాలు నిర్వహించనున్నారు.

NSD

**ASSAM-SILENCE PERIOD:**

అస్సాంలో శాసనసభ ఎన్నికల ప్రచారం నిన్న సాయంత్రం ముగిసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా నిశ్శబ్ద కాలం అమలులోకి వచ్చింది. రాష్ట్రంలోని మొత్తం 126 అసెంబ్లీ నియోజకవర్గాలకు రేపు ఒకే దశలో పోలింగ్ జరగనుంది. మొత్తం 722 మంది అభ్యర్థులు బరిలో ఉండగా, అందులో 59 మంది మహిళలు ఉన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కూడా నిన్న సాయంత్రంతో ముగిసింది. కేరళలోని మొత్తం 140 అసెంబ్లీ నియోజకవర్గాల్లో చిన్నపాటి ర్యాలీలు ప్రకటనలతో సందడి నెలకొంది. రాష్ట్ర పోలీసులతో పాటు అదనంగా మొత్తం 160 కేంద్ర పోలీసు బృందాలను మోహరించారు. పశ్చిమ బెంగాల్‌లో తమిళనాడులో ఎన్నికల ప్రచారం జరుగుతోంది. రాబోయే 2026 అసెంబ్లీ ఎన్నికల కోసం పోలింగ్ ఏజెంట్ల కూర్చునే ఏర్పాటుకు సంబంధించి ఎటువంటి కొత్త మార్గదర్శకాలను జారీ చేయలేదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. పోలింగ్ రోజున వివిధ రాజకీయ పార్టీల పోలింగ్ ఏజెంట్లను పోలింగ్ బూత్‌ల లోపల కూర్చోనివ్వరని మీడియాలోని ఒక విభాగం ప్రచారం చేస్తున్న వార్తలను గమనించామని కమిషన్ పేర్కొంది. పోలింగ్ ఏజెంట్లకు సంబంధించి ప్రస్తుతం అమలులో ఉన్న అన్ని మార్గదర్శకాలు ఎటువంటి మార్పు లేకుండా కొనసాగుతాయని ఎన్నికల సంస్థ స్పష్టం చేసింది. పశ్చిమ బెంగాల్ లో జైళ్ల లోపల నుండి ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి జోక్యం కలగకుండా నిరోధించడానికి రాష్ట్రవ్యాప్త జైళ్లలో కఠినమైన నిఘా ఉంచాలని ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. అనధికారిక కమ్యూనికేషన్ లేదా రాజకీయ కార్యకలాపాలను అడ్డుకోవడానికి క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని నిర్దేశించింది. జైలు అధికారులు ప్రతిరోజు మొబైల్ జామర్లను తనిఖీ చేయాలని, ఏవైనా సాంకేతిక లోపాలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయించి జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించాలని సూచించింది.

NSD

**IRAN-ADVISORY**:

ఇరాన్‌లో వేగంగా మారుతున్న పరిస్థితుల దృష్ట్యా, ప్రస్తుతం అక్కడ ఉన్న భారతీయ పౌరులు ఎక్కడి వారక్కడే ఉండాలని, సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందుతూ ప్రయాణాలు జరపరాదని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సూచించింది.

NSD

**MISRI-US VISIT**:

విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఈరోజు నుండి మూడు రోజుల పాటు అమెరికాలోని వాషింగ్టన్ డి.సి.లో పర్యటించనున్నారు. తన పర్యటనలో భాగంగా, ఆయన అమెరికా ప్రభుత్వ ఉన్నతాధికారులతో వాణిజ్యం, రక్షణ, సైన్స్ అండ్ టెక్నాలజీతో పాటు పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ ప్రపంచ పరిణామాల వంటి విస్తృత అంశాలపై చర్చలు జరపనున్నారు. భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాల పూర్తి స్థాయిని సమీక్షించడానికి, కీలక రంగాలలో కొనసాగుతున్న సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఈ పర్యటన ఒక అవకాశాన్ని కల్పిస్తుందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**REV. IPL 2026:**

ఐపీఎల్ క్రికెట్‌లో గౌహతిలోని బర్సాపరా క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ పై రాజస్థాన్ రాయల్స్ 27 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈరోజు ఢిల్లీ కాపిటల్స్ గుజరాత్ టైటాన్స్ తో ఢిల్లీలో తలపడుతుంది.

NSD

**NEELAM DP-I 08.04.2027**

**PM FM - MUDRA YOJANA**

Prime Minister Narendra Modi has said that the Pradhan Mantri Mudra Yojana has proven to be highly beneficial in promoting self-employment among the youth. The scheme, which was launched in 2015, has completed 11 years today. In a social media post, Mr Modi stated that the success of the scheme has shown that when individuals are provided with the right

opportunities, they can become self-reliant and also contribute significantly to the nation's progress. On the occasion, Union Finance Minister Nirmala Sitharaman said that the scheme has been instrumental in reshaping the credit landscape for MSMEs and countless individual entrepreneurs in the country. She highlighted that in the last decade, India witnessed a silent transformation where crores of ordinary citizens stepped into entrepreneurship with newfound confidence and agency. Mrs Sitharaman added that with this initiative, entrepreneurship has become truly democratised by removing the entry barriers to credit. The Minister said, PM MUDRA Yojana will continue to empower entrepreneurs to become active participants in the nation's journey to become Viksit Bharat by 2047.

Around 58 crore loans worth more than 40 lakh crore rupees have been sanctioned under Pradhan Mantri Mudra Yojana till date. Two-thirds of the loans have been sanctioned to women entrepreneurs. Approximately one-fifth of all the loans were extended to first-time entrepreneurs. This initiative has been designed to bridge the gap in financial accessibility, offering streamlined, easy collateral-free loans up to 20 lakh rupees to support small-scale business ventures. MUDRA loans are being offered in four categories namely, Shishu, Kishor, Tarun and TarunPlus which signifies the stage of growth or development and funding needs of the borrowers.

**<><>DIPENDRA/1023**

**NEELAM DP-I 08.04.2027**

**SHAH - MUDRA YOJANA**

Union Home Minister Amit Shah has said that the PM MUDRA scheme has played a significant role in empowering small traders, startups, and micro and small industries by providing collateral-free loans. In a social media post, Mr Shah noted that over the past eleven years, more than 58 crore loans worth over 40 lakh crore rupees have been disbursed under the scheme. He stated that around 12 crore youth have benefited from the initiative, contributing to the vision of building an Atmanirbhar Bharat. The Minister pointed out that nearly two-thirds of Mudra loan beneficiaries are women, which is a historic achievement in the direction of women's empowerment and self-reliance.

**<><>DIPENDRA/1058**

**NEELAM::KAMINI DP-I**
**08.04.2026**

**RBI MONETARY POLICY (EARLY)**

Reserve Bank of India, RBI kept interest rates unchanged at 5.25 percent. Announcing the first bi-monthly monetary policy for the current fiscal, RBI Governor Sanjay Malhotra said the Monetary Policy Committee has unanimously decided to retain the repo rate at 5.25 per cent with a neutral stance. Bi-monthly meeting of the committee began on Monday under the chairmanship of the Governor. Monetary policy Committee has also expected that, GDP for last financial year will be at 7.6 per cent while for current fiscal it will be at 6.9 per cent. Mr. Malhotra said, Recent spike in energy prices has emerged as a risk to inflation and projected that, CPI inflation for the current financial year will be at 4.6 percent. He noted that elevated global uncertainties require continuous vigil.

**<><><>Jeevan Bhawasar/Mumbai/mail/1045 HRS**

**NEELAM DP-I 08.04.2027**

**POSHAN PAKHWADA**

Women and Child Development Ministry will commemorate the 8th edition of Poshan Pakhwada - 2026 from tomorrow across the country. Underscoring the importance of nutrition, Prime Minister Narendra Modi has emphasised that a well-nourished child is the foundation of a strong nation. He said that Poshan Abhiyaan is not just a government programme, but a people's movement to ensure holistic nutrition for every mother and child. The theme for Poshan Pakhwada is - Maximizing brain development in the first six years of life. This recognise that early childhood, particularly the first one thousand days, is critical for brain development, physical growth, and overall well-being. Scientific evidence indicates that over 85 per cent of brain development occurs by the age of six, underscoring the importance of optimal nutrition, responsive caregiving, and early learning. During the Pakhwada, activities will be organized across States and Union Territories through Anganwadi Centers, with participation from mothers, caregivers, families, community institutions, and local bodies. These will include Poshan Panchayats, awareness sessions, early stimulation activities, play-based learning initiatives, and campaigns promoting healthy lifestyles and reduced screen time among young children.

**<><>DIPENDRA/1035**

**SHUKLA MP-I 08.04.2026**

**IRAN-ADVISORY**

In view of the rapidly evolving situation in Iran, Ministry of External Affairs has advised Indian nationals who are currently in Iran to stay put

where they are, shelter in place and avoid further movements. In the advisory the Ministry said that any movement within Iran and to the border crossings of Iran may be considered only in close coordination with the Indian Embassy in Tehran and after obtaining explicit guidance of the Embassy. Meanwhile, Indian Embassy in Iran advised Indian nationals who are still in Iran must stay where they are for the next 48 hours. It has urged the citizens to avoid all electric, military installations and upper floors of multi-storey buildings, remaining indoors, and coordinating any highway movement strictly with the Embassy. It added that those who are in Embassy-hired hotels should stay put indoors while maintaining regular contact with on-site embassy teams.

**CB/SAKLEN/0435**

**SHUKLA MP-I 08.04.2026**
**MISRI-US VISIT**

Foreign Secretary Vikram Misri will be on a three day visit to Washington D.C. in the United States, beginning today. During his visit, Foreign Secretary will hold discussions with senior officials of the U.S. Administration on a wide range of issues, including trade, defence, science and technology, as well as regional and global developments of mutual interest. The External Affairs Ministry said that this visit will provide an opportunity to review the full spectrum of India and U.S. bilateral relations and advance ongoing cooperation across key areas. The visit follows the External Affairs Minister's visit to Washington D.C. in February this year and is in keeping with the regular high-level exchanges between the two sides.

**CB/AKSHIT/0450**
**SJA NP-II 07-04-2026**
**REV. IPL 2026**

In IPL cricket, Rajasthan Royals (RR) defeated Mumbai Indians (MI) by 27 runs at the Barsapara Cricket Stadium in Guwahati. Chasing a target of 151 runs set by RR, Mumbai Indians could manage to score 123 runs losing 9 wickets. RR made 150 runs with the loss of 3 wickets in 11 overs. Mumbai Indians skipper Hardik Pandya won the toss and opted to bowl first against Riyan Parag's Rajasthan Royals in Guwahati. The match was delayed due to wet outfield. It was 11 overs game due to rains.**<><>SJA/PTI/0043 HRS**